విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

# అంతిమ లక్ష్యమే సోషలిజం

## - సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులలో ఎం. వెంకయ్య, ప్రొ రాజశేఖర్, ఏ.రామానాయుడు

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** అంతిమ లక్ష్యమే సోషలిజం అని, సామాజిక వివక్షత అంటేనే కుల వివక్ష అని, పార్టీ నిర్మాణ నిబంధనలు అనుసరించాలని ఎం. వెంకయ్య , ప్రొఫెసర్ రాజశేఖర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు పేర్కొన్నారు. ఆత్మకూరు శ్రీధర్ గార్డెన్స్‌లో శనివారం జిల్లా సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా రెండవ రోజు 'దేశంలో ప్రజా సంఘాలు- వాటి ఆవశ్యకత'పై వెంకయ్య బోధించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచీకరణ ఆధునీకరణ గురించి వివరించారు. ఒక భారతదేశంలోనే ప్రజాసంఘలు ఏర్పడ్డా యన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి రష్యాలో అధికార సోషలిస్ట్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. దేశ స్వాతంత్రలో 19 సంవత్సరాల వయస్సులోనే పిడికిలి బిగించి కర్తార్‌సింగ్‌ను ఉరితీశారని ఆ సందర్భంలో చివరికోరిక ఏమి? అని అడిగితే హక్కుల కోసం పోరాడేందుకు ఎన్నిసార్లు అయిన ఉరి కంబం ఎక్కేందుకు సిద్దం అన్నారని గుర్తు చేశారు. అలాంటి సందర్భంలో దేశంలో ఎన్నో రకాలైన ప్రజాసంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు. 1920లో ఎఐటియుసి, 1926లో ఐటియుఏ ఇలా ఏన్నో సంఘాలు ఏర్పాటు చేసుకొని నేటి సంఘాల ద్వారా ప్రజా ఉద్యమాలు కొనసాగు తున్నాయన్నారు. 1947 స్వాతంత్రం వచ్చే వరకు దేశంలో ఒక్క ఏఐటియుసి మాత్రమే అవిర్భవించిందని తెలిపారు. కాలక్రమేణా నేడు డబ్ల్యుఎఫ్‌టియు, ఏఐఎస్ఎఫ్, ఇలా సంఘాలు నెలకొల్పారన్నారు. కార్మిక చట్టాలు ఏర్పడిన తర్వాత కార్మికులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఈ చట్టాలు ఎంతో మేలు చేకూర్చు తున్నాయన్నారు. ఏ ప్రజా సంఘాలు కూడా పార్టీలకు అనుబంధాలు కాదన్నారు. దేశంలో కార్మిక సంఘాలను పటిష్ట పరచడంలో ఏఐటియుసి పాత్ర ఏంతైనా వుందన్నారు. 1936లో ప్రజాసంఘాల నిర్మాణాన్ని నిషేధించడం పై పూర్ణచంద్ర జోషి వ్యతిరేకించి పోరాడారన్నారు. కాకినాడ నుండి మద్రాసు వరకు రైతులు పాదయాత్ర చేసి రైతు ఉద్యమం నడిపారని తెలిపారు. దోపిడిలు, దొంగతనాలకు, అసమా నతలకు తావులేని సమాజ నిర్మాణమే సోషిలిజం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కులం, మతం, వర్గం అనే అంశంపై ప్రొఫసర్ రాజశేఖర్ మాట్లాడుతూ సామాజిక వివక్షత అంటే కుల వివక్షత అన్నారు. పార్టీ నిర్మాణం ప్రజా సంఘాల అవశక్యత పార్టీల అవశ్యకత అని పేర్కొన్నారు. ఒక్క భారతదేశంలో మాత్రమే కులాలు వున్నాయన్నారు. దేశంలో ఎక్కడా కుల వ్యవస్థలేదని తెలిపారు. ముస్లిం మతంలో 30 నుండి 40 కులాలు వున్నాయన్నారు. జనాభా లెక్కల

ప్రకారం భారదేశంలో 6740 కులాలు వున్నాయన్నారు. భారతదేశంలో ఒక ప్రత్యేక వ్యవస్థ కొనసాగిందని తెలిపారు. దీనినే స్వయం సంపూర్ణ గ్రామీణ వ్యవస్థ గా కొనసాగిందన్నారు. కులం హోదాను మాత్రమే ఇచ్చిందని యోగ్యతను అర్హతను ఇవ్వలేదన్నారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పార్టీలను బలోపేతం చేసేవిధంగా అన్ని ప్రజా సంఘాలు ముందుకు నడవాలని ఏ.రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి దామా అంకయ్య, ఆత్మకూరు నియోజక కార్యదర్శి యామల మధు, జిల్లా రైతు సంఘం కన్వీనర్ షేక్ షానవాజ్, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, పెనుబర్తి పార్వతమ్మ, కె. దర్గాబాబు, ఆర్.నాగయ్య, కావలి, సంగం మర్రిపాడు నాయకులు పాల్గొన్నారు.

## పుంగనూరు కు ప్రత్యేక రాజ్యాంగం ఉందా?: టీడీపీ



**విశాలాంధ్ర- వరికుంటపాడు:** వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో నిరుపయోగంగా మారిన సాగు, తాగు నీరు ప్రాజెక్టులను సందర్శించడంలో భాగంగా చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కనుసన్నల్లో పనిచేసే రౌడీ మూకలు రాళ్ల దాడి చేయడం అమాను షమని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ దాడిని ఖండించాలని ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ మహిళా ప్రధాన కార్యదర్శి మాగంటి శాంతి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరిక పరి పాలనలో ఉన్నామా? అనే తేడా కూడా రాష్ట్రంలో కనబడడం లేదన్నారు. ఫ్యాక్షనిస్టుల పరిపాలన కు త్వర లోనే రాష్ట్ర ప్రజలు ముగింపు పలకబోతున్నారని ఆమె జోస్యం చెప్పారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆదాయం రూ.9,95,763

**విశాలాంధ్ర -వలేటివారి పాలెం:** మండ లం లోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించు కు నేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకొన్నారు. దేవ స్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. శనివారం భక్తుల ద్వారా వివిధ రూపా లలో దేవస్థానంకు 9,95,763 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆల యు కార్యనిర్వాహణ అధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ.7,200, కుంకుమార్చన ద్వారా రూ.22,560, తలనీలాల ద్వారా రూ38,425, వాహన పూజలద్వారా రూ.5,280, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,08,400, స్థల పురాణం ద్వారా రూ.1,120, రూము అద్దెలు ద్వారా రూ.28,460, కవర్లు ద్వారా రూ.8,400, లడ్డూ ప్రసాదం ద్వారా 1,98,880 రూపాయలు , అన్న ప్రసాదంద్వారా రూ.4,61,922 రూపాయలు, ఇతర విరాళాలు 15,116 రూపాయలు మొత్తం 9,95, ,763 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం: ఎంపిపి

**విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:** తల్లులు పుట్టిన చిన్నారులకు ముర్రు పాలు తాగించాలని డబ్బా పాలు తాగించ రాదని ఏఎస్పేట ఎంపీపీ బి పద్మజా రెడ్డి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మంది రంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో తల్లిపాల వారోత్సవాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు తల్లి కావడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. బిడ్డలకు పౌష్టికాహారం ముర్రు పాలలో ఉంటుందని పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రు పాలు తాగించాలని సూచించారు. ఆయాలు కార్యకర్తలు చిన్నారులకు మంచి సేవలు చేస్తున్నారని వారి సేవలు మరువలేని వని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సుతి మెత్తగా హెచ్చరించారు. ఎంపీడీవో ఎం భాస్కర్ మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు. తల్లులు గర్భవతులు చిన్నారులు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిడిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి విశేష కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తల్లులకు జగనన్న కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరు వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం, సహస్ర దీపాలంకరణ సేవ

**విశాలాంధ్ర- రాపూరు:** రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సందర్భంగా శ్రీవా ర్లకు ఉద యం 4 గంటలకు అభిషే కం, 10.30 గంటలకు కళ్యాణోత్సవం, సాయం త్రం 5.30 గంటలకు చెంచులక్ష్మీ, ఆదిల క్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధా నార్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణలతో మంగళ వాయి ద్య, గిరిజనుల వాయి ద్య నడు మ సహస్ర దీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటు వంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలలో సహాయ కమిషనర్, కార్యనిర్వాహణా ధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. చిత్తూరు జిల్లా వాస్తవ్యులు గుంటకట్టి శ్రీనివాస మూర్తి ధర్మపత్ని సావి త్రమ్మ స్వామి వారి నిత్యా న్నదాన పథకానికి మహారాజ పోషకులుగా చెక్కు రూపంలో అక్షరాల ఐదు లక్షల రూపాయలు విరాళంగా సహాయ కమిషనం, కార్య నిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి కి అందించారు.

# విశ్వరూప మహాసభతో మాదిగల సత్తా చాటుదాం: ఎంఎస్‌పి

**విశాలాంధ్ర-మర్రిపాడు:** షెడ్యూల్ కులాల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ జిల్లా ఇన్చార్జీ సూరిపాక వాసు దేవరావు మాదిగ మాదిగ, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మర్రిపాడు మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో ఎంఎస్పీ మండల ఇన్చార్జీ సోంపల్లి హజరత్ మాదిగ ఆధ్వర్యంలో 'చలో హైదరాబాద్ లో సమావేశం'ని ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి గతంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడుస్తున్నప్పటికీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించడంలో మాదిగలను నమ్మించి మోసం చేసిన పార్టీగా బిజెపి నిలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని లేదంటే మాదిగ ప్రజలను వర్గీకరణ విషయంలో మోసం చేసిన పార్టీలతో రాజకీయంగా తాడోపేడు తెల్చు కొనేందుకు మాదిగల విశ్వరూప మహాసభతో మాదిగల అంతిమ యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజక వర్గంలోని మర్రిపాడు మండలంలోని మాదిగ ప్రజలు వేలాదిగా



తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఎస్సీ వర్గీకరణే లక్ష్య సాధనకు ఆగస్టు మూడో వారంలో 20 లక్షల మంది ప్రజలతో చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, ఎంఎస్‌పి, మండల కో ఇన్‌చార్జిలు నల్లిపోగు అంకయ్య మాదిగ, ఎంఎంఎస్ మండల కన్వీనర్ వడ్లపల్లి రమణ మ్మ మాదిగ, కన్నెమరకల తిరుపతి మాదిగ,చెన్న కేశవులు, నల్లిపోగు అడివయ్య, వరప్రసాద్, ఎస్.నాగరాజు, బి సతీష్ మాదిగ, ఎన్ గురవయ్య, పి.వెంకటేష్, ఎంఎస్ఎఫ్ మాదిగల విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదుపుతప్పి సిమెంట్ లారీ బోల్తా

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మండ ల పరిధిలోని చుంచులూరు దగ్గర నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై లారీ ప్రమాదం చోటుచేసుకుంది. కృష్ణపట్నం నుంచి ప్రొద్దుటూరు వైపు వెళ్తున్న సిమెంట్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ నిద్రలో ఉండటం వలన వాహనం రోడ్డు సైడ్ కు దూసుకువెళ్లి అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

# ఉపాధ్యాయుల నిరసన



**విశాలాంధ్ర- ఉదయగిరి:** ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో ఏపీ.టీ.ఎఫ్ ఉపా ధ్యాయులు ఉదయగిరి తహ శీల్దారు కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. సాంకేతిక సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య విధానాన్ని ఎండగట్టారు.తమ సమస్యలు పరిష్కరించాలని వారు స్థానిక తహశీల్దారు కు వినతి పత్రం సమర్పించారు. నిరసన ప్రదర్శనలో ఖాజా, షబ్బీర్, రమణా రెడ్డి,మాధవ రాజు,రజాక్ అలీ,రమణయ్య, జిలానీ, ఖాదర్ పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలపై విద్యార్థులకు అవగాహన



**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీలో వర్షపు నీటిని వడిచి పట్టడం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఇంకుడు గుంతలు తవ్వడం, మొక్కల నాటడం, విద్యార్థులకు అవగాహన కోసం వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు, వర్షపు నీటిని వడిచి పట్టడం అంశంపై నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ పి రామ చంద్రారెడ్డి యువజన అధికారి ఆకుల మహేంద్రారెడ్డి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్ హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ వర్షపు నీటి ఆవశ్యకతను గమనించి వర్షపు నీటిని వృథా కాకుండా నిలువ చేయాలని, మొక్కలు నాటాలని ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఇంకుడు గుంత ప్రాముఖ్యత గురించి, భూగర్భ జలాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నులిపురుగుల నిర్మూలన ట్యాబ్‌లెట్లు అందజేత

**విశాలాంధ్ర- రాపూరు:** జాతీయ నులి పురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భం గా రాపూ రు మండల వేపినాపి ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారి ప్రమీలా రాజ్యకుమారి శనివారం రాపూ రు మండల కార్యాలయం లో మండల తహశీల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంఈఓలు, వైద్య అరోగ్య సిబ్బంది తో నులిపురుగుల నివారణ, నిర్మూలన విధాన గోడపత్రికలను, కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రమీల రాజ్య కుమారి మాట్లాడుతూ ఈనెల 10 వతేది గురు వారం నేషనల్ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నులి పురుగుల నివారణ, నిర్మూలన టాబ్లెట్లు ఆల్బెండజోల్ ఉచితంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో రెసి డెన్స్, కాలేజీల్లో, అంగన్ వాడీ కేంద్రాలలోని 12,796 మంది పిల్లలకి మధ్యాహ్నం భోజనానంతరం వైద్య సిబ్బందితో మాత్రలను అయా పాఠశాలలో పిల్లలకు మాత్రలు అందిస్తామని, 10 వతేది ఇతర కారణాలవల్ల రాని పిల్లలకు ఈనెల 17 వతేది ఇస్తామన్నారు. అరోగ్య సిబ్బందిని తగు సూచనలు ఇచ్చి సిద్ధం చేయడం విద్యాధికారి ప్రమీలా రాజ్యకుమారి తెలిపారు. 10 వతేది ట్యాబ్లెట్లు పంపిణీని ఎడ్యుకేషన్, అంగన్‌వాడి, అరోగ్య సిబ్బంది సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని వైద్యాధికాణి ప్రమీలా రాజ్యకుమారి తెలిపారు.

## ప్రమాదాల ప్రదేశాలను పరిశీలించిన ఎస్‌ఐ

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మర్రిపాడు మండలం నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ప్రమాదం జరిగే ప్రదేశాలను ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాను సారం మండల పరిధిలో ఉన్న రెండు జాతీయ దహదారుల పొడవున తరచు రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రదేశాలను తన సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.ప్రమాదం జరిగే ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకొని ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఎస్సై విశ్వనాథరెడ్డి తెలిపారు. వాహన దారులు మలుపుల వద్ద వేగ నియంత్రణ పాటించాలని బైక్ పై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగాహెల్మెట్లు ధరించాలని కోరారు.

## ఎండను సైతం లెక్కచేయక.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా..

## గడపగడపకు కార్యక్రమంలో మేకపాటి రాజారెడ్డి

**విశాలాంధ్ర -జలదంకి:** ఎండను సైతం లెక్కచేయకుండా.. ప్రజల సమస్యలు తెలుసుకుని, ఆ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎంతో ఉత్సాహంతో నాయకులు, అధికారులతో కలసి శనివారం చామదల గ్రామంలో రెండవ రోజూ నిర్వహించారు. ప్రభుత్వం నుంచి ఒక్కో కుటుంబానికి వస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఇస్తున్న లబ్ధిని తెలియజేస్తూ, ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎంతో ఓపికగా వింటూ, అధికారులతో ఆ సమస్యలపై చర్చిస్తూ కార్యక్రమం ఎంతో ఉత్సాహంతో జరిగింది. గ్రామ సర్పంచ్ పలుకూరి సీతారావమ్మ, ఎంపీటీసీ పసుపులేటి అమరావతి, సచివాలయ కన్వీనర్ వంటేరు చిన్న లక్ష్మీనరసారెడ్డి, పసుపులేటి ప్రసాద్ వెంటరాగా చామదల ప్రధాన గ్రామం తో పాటు ఎస్ సి ,ఎస్ టి కాలనీలతో పాటు వేణుగోపాలపురం తదితర గ్రామాలలో కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు సాగిన కార్యక్రమం భోజనానికి ఓ గంట పాటు విరామం తర్వాత వెంటనే ప్రారంభమైంది. ఆ గంట సమయంలో కూడా పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు తమ పొలాలకు సాగునీరందక వరి పంట ఎండిపోతుందని చెప్పడంతో, ఆ విషయంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. మొన్ననే ఇరిగేషన్ అధికారులతో

మాట్లాడాను కదా ఇంకా మీ పొలాలకు నీరు అందలేదా అంటూ రాజారెడ్డి రైతులతో మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకోవాలి, ప్రజలకు సేవ చేయాలి అనే ఉచ్చుకత రాజగోపాల్ రెడ్డిలో కనిపించింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చేవూరి జనార్ధన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్, వేములపాడు సర్పంచ్ బోడిమల్ల కృష్ణారెడ్డి, మండల వైసీపీ రైతు విభాగ అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, జడ్పిటిసి శివ లీలమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సతీష్ బాబు, హౌసింగ్ ఏఈ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిని శైలజ, ఏపీవో శ్యామల, పి ఆర్ ఏ ఈ వై వాణి, ట్రాన్స్‌కో ఎఈ చంద్రశేఖర్, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది,నాయకులు గుర్రం జగ్గయ్య నాయుడు, అన్నా రెడ్డి చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ డబ్బులతో వాలంటీర్ పరార్

**విశాలాంధ్ర- మర్రిపా డు:** మండలం బాట గ్రామంలో వాలంటీర్ నల్లిపోగు ఖాదర్ బాబు వృద్ధులకు వికలాంగు లకు ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బులతో పరారయ్యా డు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ ఎంపీడీవో మస్తాన్ ఖాన్ కి సమాచారం తెలపగా కుటుంబ సభ్యులను విచారించి ఇంట్లో దాచి ఉన్న పెన్షన్ డబ్బులను తీసుకొని గ్రామంలోని వృద్ధులకు వికలాంగులకు ఇచ్చారని తెలిపారు. గతంలో కూడా వాలంటీర్ నల్లిపోగు ఖాదర్ బాబు ఇటువంటి పనిచేయగా అధికారులు తీవ్రంగా మందలించారు. జగనన్న ప్రవేశపెట్టిన వృద్ధాప్య పింఛన్ను నెల ఒకటో తారీకు ఇవ్వకుండా చేసిన వాలంటీర్ పై తగు చర్యలు తీసుకున్నామని అతనిని విధుల నుంచి తప్పిస్తామని ఈ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్ ఖాన్ తెలిపారు.

### పెన్షన్ డబ్బులు వాడుకోవడం దౌర్భాగ్యం

నల్లిపోగు ఖాదర్ బాబుపై వృద్ధులు పెన్షన్ దారులు మండిపడ్డారు.ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ డబ్బులను సొంత అవసరాలకు వాడుకోవడం దౌర్భాగ్యం అని ఇలాంటి వాళ్ళని వాలంటీర్ గా ఉంచకూడదని పెన్షన్ దారులు కోరారు.పనికి పనికి డబ్బులు అడుగుతుంటడని వృద్ధులు ఆరోపించారు. పలనా పని చేసిపెడతా అంటు అందరిదగ్గర ఇలా ప్రవర్తిస్తుంటాడని వాలంటీర్ పై మండిపడ్డారు.

# వైసీపీ సీనియర్ నాయకులు మృతి

**విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:** ఏఎస్ పేట మండలం చౌట భీమవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హజరత్ నాయుడు అనా రోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు బంధువులు స్నేహితులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సానుభూతి సంతాపం తెలియజేశారు. ఎంపీపీ పద్మజా రెడ్డి, పలు పార్టీలు నాయకులు హజరత్ నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

# సంక్షేమ హాస్టల్లో వసతులు కరువు

## - దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి

**విశాలాంధ్ర - కావలి :** దళిత గిరిజన సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు చేపడుతామని మోసం చేయడం జగనన్నకు తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. శనివారం కావలి పట్టణంలోని సంక్షేమ హాస్టళ్ళ కాంప్లెక్స్ లో శిధిలావస్తలో ఉన్న హాస్టళ్ళ వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్లి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలతో దళిత గిరిజన సంక్షేమ హాస్టళ్లకు అభివృద్ధి చేపడుతామని, బాత్‌రూమ్‌లో తలుపులు, కిటికీలు ఆడపిల్లలకు బాత్‌రూమ్‌ల వసతి కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క హాస్టల్ లో కూడా నాడు-నేడు పనులు జరగలేదని తెలిపారు. 150 హాస్టళ్లు ఉంటే 75 హాస్టళ్ళను రద్దు చేశారని పేర్కొన్నారు. అదీ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బాలికల హాస్టళ్ళను రద్దు చేశారని తెలిపారు. బాలికలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకొని దూర ప్రాంతాల నుంచి రాలేక ఉపాధి కార్మికులుగా మారిపోతున్నారని తెలిపారు. జగనన్న వెయ్యి కోట్లు కాదు కదా 1000 పైసలు కూడా హాస్టళ్లకు ఖర్చు పెట్టకపోగా వాటిని గాలికి వదిలి వేసి మూడు నెలల నుంచి హాస్టళ్లకు డైట్ బిల్లు కూడా చెల్లించలేదని, అప్పుల భారంతో కునారిల్లుతున్నాయని పేర్కొన్నారు. దళిత గిరిజనులు మాత్రమే చదువు లేక బాల కార్మికులు గా మారుతుంటే డబ్బున్న వర్గాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నారని తెలియజేశారు. దళిత గిరిజనులు మాత్రం అప్పులతో కునారిల్లుతున్నారని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్స్ అన్ని రద్దుచేసి కనీసం రుణ సౌకర్యం లేకుండా చేశారని వాపోయారు. ఎన్నికలు సమీపిస్తుంటే ఈ మూడు నెలల్లో సంక్షేమ హాస్టల్ ను ఎలా అభివృద్ధి చేస్తా రని ప్రశ్నించా రు. దళిత గిరిజనులను ఎందుకు మో సం చేస్తున్నారో అ ర్థం కావడం లేదని, హాస్టళను వెంట నే అభివృద్ధి చే యా లని కోరా రు. ఈ కార్యక్ర మం లో ముక్కు మోహ న్ రావు, బ్రహ్మ య్య, ఏడు కొండలు, గోళ్ళ తిరుపతి, విద్యార్థులు పా ల్గొన్నా రు.

# వాత్సల్య ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**విశాలాంధ్ర- బ్యూరో - నెల్లూరు:** నెల్లూరు నగరంలోని వాత్సల్య వానప్రస్థ వృద్ధుల ఆశ్రమంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె. వాణి ఆధ్వర్యంలో శనివారం వాత్సల్య, వాన ప్రస్తా వృద్ధుల ఆశ్రమం వనంతోపు ను సందర్శించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కెవాణి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలలందరూ వారి పుట్టుకతోనే కొన్ని ప్రాథమిక హక్కులను పొందటమే కాక తమ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం దేశం పట్ల కొన్ని విధులు బాధ్యతలను కూడా కలిగి ఉన్నారు అని, భారత రాజ్యాంగం గురించి పిల్లలకు వివరించారు. పిల్లలకు భోజన వసతులు వైద్య సదుపాయం ఆరోగ్య పరిస్థితులు, దుస్తులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంకా మీకు ఏమైనా అవసర మైతే మా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలిపినారు.తదుపరి పిల్లలకు బిస్కెట్ పంచినారు. తదుపరి వృద్ధులతో మాట్లాడినారు. తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం హేయకరమైన విషయం బిడ్డలను పెంచి విద్యాబుద్ధులు చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదు వృద్యాపనలో ఇలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చింది అని తెలిపినారు తమను తాను పోషించుకోలేని తల్లిదండ్రులు లేదా తమ సంపాదన పోషణ అవసరాలకు సాలినంతగా లేని తల్లిదండ్రులు తమ పోషణ దుస్తులు

ఆహారం వసతి కొన్ని కనీస సౌకర్యాలను తమ కొడుకు కూతురు మనుమల్లు మనుమరాల నుండి పొందినందుకు దరఖాస్తు చేయవచ్చు అని జడ్జిగారు తెలిపినారు తదుపరి అందరకు బిస్కెట్స్ అరటి పండ్లు పంచినారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు, వార్డెన్ గిరి హెచ్ఎం మధుసూదన్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ ఎం పెంచల నరసయ్య పాల్గొన్నారు.

# టిడిపితోనే మహిళలకు అభివృద్ధి సాధ్యం

## -'మహాశక్తి'లో నారాయణ



**విశాలాంధ్ర-నెల్లూరు సిటీ:** టిడిపి ప్రవేశ పెట్టి అమలు చేయనున్న సంక్షేమ పథ కాలతోనే, మహిళలకు అభివృద్ధి సాధ్య మవుతుందని, మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని 5వ డివిజన్‌లో మహాశక్తి కార్యక్రమాన్ని శనివా రం ఆయన ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను ప్రజలకు అందజేసి, గోడ లకు స్టిక్కర్లను అంటించి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిం చారు. తొలుత పప్పుల వీధిలోని వాటర్ ట్యాంక్ వద్దనున్న ఉన్న దేవాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా శక్తి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహి ళల్ని గౌరవించుకోవడమే శ్రీ శక్తి ఉద్దేశమన్నారు. మహానాడు లో చంద్రబాబు మహిళల కోసం ప్రత్యేకంగా మహాశక్తిని రూపొందించారన్నారు. మహిళలకు పెద్దపీట వేసే ఏకైక ప్రభుత్వం టిడిపి అని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎన్నికలు ముందే తొలి మ్యానిఫెస్టోలో మహిళకు చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మొదటి వాగ్దానంగా 18 నుండి 59 సంవత్సరాల మధ్య ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామ ని ప్రకటించారు. రెండవదిగా చదు వు కునే పిల్లలకు సంవ త్స రానికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలి పారన్నారు. మూడో వాగ్దానంగా మహిళలకు సంవత్స రానికి మూడు సిలిం డర్లు, నాలుగవదిగా ఆర్టీసి బస్సు ల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నారని తెలిపారు. మహిళల కోసం ప్రవేశపె ట్టిన ఇటువంటి సంక్షేమ పథకా లు అమలు చేయను న్నారని, దీంతో చరిత్రలో చిరస్థాయిగా తమ నాయకుడు చంద్రబాబు నాయుడు నిలవనున్నారని తెలిపారు. ఇంకా మరికొన్ని పథకాలను మహిళల కోసం ప్రవేశ పెట్టను న్నారని తెలిపారు. ఇంతటి ప్రజా ఆదరణ పొందిన తమ పార్టీ టిడిపి ఎన్నికలలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తాళ్లపాక అనురాధ, బాలాజీ పాల్గొన్నారు.

## భక్తుల మనోభావాలను దెబ్బతీశారు

### - ఇండియన్ నేషనల్ లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సమీ హుస్సేనీ

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండగల్లో సంబంధించి కొన్ని లోపాలను తాను ప్రస్తావిస్తే వైసీపీలో ఉన్న టక్కు రాముడు ముస్లింలను కించపరుస్తూ మాట్లాడుతున్నారని ఆయన తన ఓవరాక్షన్ తగ్గించుకోవాలని ఇండియన్ నేషనల్ లీగ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సమీ హుసేని విమర్శించారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రొట్టెల పండుగ సందర్భంగా జరిగిన అవకతవకలపై మాట్లాడితే నెల్లూరు నగరానికి నీవు మైనారిటీ నాయకుడువి, తాము రెడ్లమని తాము తలుచుకుంటే ఏమైనా చేస్తామని చెబుతున్నారని చట్టం అందరికి సమానమేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. టక్కు రాముడి ని కంకర రాముడు, ఇసుక రాముడు, కోతల రాముడు కూడా చెబుతుంటారని, పాత మున్సిపల్ ఆఫీస్ పక్కనే ఉండే నివాసం దగ్గర కూర్చొని ఎస్పీ తమ వాడని ప్రగల్భాలు చెబుతున్నారన్నారు. టక్కు రాముడు పై మైనార్టీ కమిషన్ లో ఫిర్యాదు చేస్తున్నామన్నారు.

**Hon'ble IVth Small Causes Court**
**Before the Motor Accident Claims Tribunal at Chennai**
M.P.No. 1/2023 in
MCOP No.3799/2016
Muneiah ...Petitioner
V/s
1. Munna SK
2. United India Insurance Co. Ltd.,
...Respondents
**Notice to 1st Respondent**
Munna SK, D.No.2855, Islam Street, Venkateswarpuram, Nellore, A.P.-524005
Take Notice that the above case is posted to **18.09.2023** at 10.30am Before the Hon'ble IV Judge of Small Causes Court, Chennai, For your appearance, in person or through pleader, without fail or otherwise the matter will be decided in your absence.
**C.HEMANT RAO**
Advocate, Chennai
Counsel for the Petitioner

**Hon'ble IVth Small Causes Court**
**Before the Motor Accident Claims Tribunal at Chennai**
M.P.No. 2/2023 in
MCOP No.3799/2016
Muneiah ...Petitioner
V/s
1. Munna SK
2. United India Insurance Co. Ltd.,
...Respondents
**Notice to 1st Respondent**
Munna SK, D.No.2855, Islam Street, Venkateswarpuram, Nellore, A.P.-524005
Take Notice that the above case is posted to **18.09.2023** at 10.30am Before the Hon'ble IV Judge of Small Causes Court, Chennai, For your appearance, in person or through pleader, without fail or otherwise the matter will be decided in your absence.
**C.HEMANT RAO**
Advocate, Chennai
Counsel for the Petitioner

**Hon'ble IVth Small Causes Court**
**Before the Motor Accident Claims Tribunal at Chennai**
M.P.No. 1/2023 in
MCOP No.3798/2016
Polaiah ...Petitioner
V/s
1. Munna SK
2. United India Insurance Co. Ltd.,
...Respondents
**Notice to 1st Respondent**
Munna SK, D.No.2855, Islam Street, Venkateswarpuram, Nellore, A.P.-524005
Take Notice that the above case is posted to **18.09.2023** at 10.30am Before the Hon'ble IV Judge of Small Causes Court, Chennai, For your appearance, in person or through pleader, without fail or otherwise the matter will be decided in your absence.
**C.HEMANT RAO**
Advocate, Chennai
Counsel for the Petitioner

**Hon'ble IVth Small Causes Court**
**Before the Motor Accident Claims Tribunal at Chennai**
M.P.No. 2/2023 in
MCOP No.3798/2016
Polaiah ...Petitioner
V/s
1. Munna SK
2. United India Insurance Co. Ltd.,
...Respondents
**Notice to 1st Respondent**
Munna SK, D.No.2855, Islam Street, Venkateswarpuram, Nellore, A.P.-524005
Take Notice that the above case is posted to **18.09.2023** at 10.30am Before the Hon'ble IV Judge of Small Causes Court, Chennai, For your appearance, in person or through pleader, without fail or otherwise the matter will be decided in your absence.
**C.HEMANT RAO**
Advocate, Chennai
Counsel for the Petitioner

## ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో వారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయానికి విచ్చేసిన మేయర్‌కు విద్యార్థులు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆయురారోగ్యాలతో ప్రజలకు మంచి పరిపాలన అందించాలని, అల్లా ఆశీస్సులు మేయర్ స్రవంతి జయవర్ధన్ కు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు పెద్ద ఎత్తున మేయర్ ఛాంబర్ కు చేరుకొని సత్కరించారు. కార్పొరేషన్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలతో మేయర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 19వ డివిజన్ కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతిప్రియ దంపతులు, కో-ఆప్షన్ మెంబర్ షేక్ వహీదా దంపతులు మేయర్‌ను కలుసుకుని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, వారు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు. అనంతరం మేయర్ కేకును కట్ చేసి పంచి పెట్టారు.

## వెంకటరామిరెడ్డికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు



విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకట రామిరెడ్డిని, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. విజయవాడలోని సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. తొలుత ఆయనకు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందించారు. వెంకటరామిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఇన్‌స్పైర్ ఓరియంటేషన్‌కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు సరస్వతి నగర్‌కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలలో జరిగిన ఇన్‌స్పైర్ ఓరియంటేషన్ మనకు కార్యక్రమానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ మనకులో భాగంగా జిల్లా స్థాయిలో రూపొందించాల్సిన సైన్స్ ఆవిష్కరణలపై సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్‌స్పైర్ మనకు ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. గత ఏడాది ఇన్‌స్పైర్ మనకు అవార్డ్స్ లో జిల్లా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో పాల్గొన్నారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ సైన్స్ ప్రాజెక్టులు జాతీయ స్థాయి అవార్డులను గెలుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్సీగా ఉపాధ్యాయులకు సేవలు అందిస్తుండడం పూర్వ జన్మ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## ధర్నాలు రాస్తారోకోలు నిషేధం: సిఐ

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోధర్నాలు, రాస్తారోకోలు నిషేధం అని రాపూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోటీశ్వరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ప్రకారం ఆత్మకూరు ఎస్‌డిపిఓ ఉత్తర్వులు జారీ చేశారని, మండలంలో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు నిషిద్ధమని, అతిక్రమిస్తే చట ప్రకారం పోలీసులు కేసులు నమోదు చేస్తామని సిఐ కోటీశ్వరావు, రాపూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు.

## సుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మాన సభ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: దేవర్షి నారద జయంతి పురస్కరించుకొని సాహితీ సుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఈనెల 8వ తేదీన పాత్రికేయ సన్మాన సభ నిర్వహించనున్నట్లు, నిర్వాహకులు ఉదయ్ కుమార్, మనోహర్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పప్పుల వీధి వాటర్ ట్యాంక్ సమీపంలోని జెసిఎస్ భవన్ లో ఉదయం 11 గంటలకు సన్మాన సభ ప్రారంభమవుతుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా నెల్లూరు డివిజన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సూపరెంట్ రామకృష్ణ, ముఖ్య వక్తగా తెలంగాణ రాష్ట్రంలో పనిచేసిన సీనియర్ పాత్రికేయులు ఆర్. సుధాకర్ రావు కస్తూరిలు విచ్చేయనున్నారని తెలిపారు. నారద మహర్షి అందరికీ సుపరిచితుడు అని, గతంలో సమాచారాన్ని చేరవేసే పాత్రలో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించే పాత్రికేయ సన్మాన సభకు జిల్లాలోని జర్నలిస్టులందరూ, అభిమానులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బాధిత రోగికి పరామర్శ

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం నాగులవరం లో శనివారం హృద్రోగంతో బాధపడుతున్న పాలేటి రమణయ్య ను కాంద్ర యువ నేస్తం వ్యవస్థాపక అధ్యక్షుడు కాంద్ర సతీష్ నాయుడు పరామర్శించి వైద్య ఖర్చు లకు అవసరమైన ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తురిమెర్ల సింహాద్రి తల్లి నారాయణమ్మ మరణించడంతో ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యువ నేస్తం సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజనులకు జనన ధృవపత్రాలు అందజేత

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం సిద్దవరం వెంకటేశ్వర పాలెం గ్రామ సచివాలయ పరిధిలోని నిరుపేద గిరిజనుల కు శనివారం మండల అభివృద్ధి అధికారి అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు లేట్ బర్త్ సర్టిఫికెట్లు అందజేశారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా ఆధార్ నమోదు కాకపోవడం తద్వారా సంక్షేమ పథకాలకు అర్హులు కా కుండా పోతుండడంతో నిరక్షరాసులైన గిరిజనులకు జనన ధ్రువీకరణ పత్రా లు తెప్పించి ఇవ్వడంలో చొరవ చూపిన పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సర్పంచ్ సచివాలయ సిబ్బందిని ఎంపీడీవో అభినందించారు.

# కౌలు రైతుల ధ్రువీకరణ కార్డులు మంజూరులో నెల్లూరు ప్రథమ స్థానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర -2023 ఖరీఫ్ కు సంబంధించి సిసిఆర్సి (కౌలు రైతుల ధ్రువీకరణ కార్డులు) మంజూరులో రాష్ట్రంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, కలెక్టర్ హరి నారాయణన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కౌలు రైతుల ధ్రువీకరణ కార్డులు జారీలో జిల్లాకు నిర్దేశించిన 22,950 కార్డుల లక్ష్యా నికి మించి 29,576 కార్డులను మంజూరు చేసి, 128.87 శాతం లక్ష్యాన్ని సాధించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్ ను అభినందించారు. శనివారం గృహ నిర్మాణాలు, రీ సర్వే, జాతీయ రహ దారులకు భూసేకరణ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల ద్వారా అమలు జరుగు తున్న కార్యక్రమాల పురోగతి, హ్యాండ్లూమ్ డే, స్వమిత్వ, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్ర, వైఎస్ఆర్ అచీవ్‌మెం ట్ అవార్డ్స్ తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ, 2023 ఖరీఫ్ కు సంబంధించి సిసిఆర్సి (కౌలు రైతుల ధ్రువీకరణ కార్డులు) మంజూరులో రాష్ట్రంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, సిసిఆర్సి జారిలో మిగిలిన జిల్లాలు నిర్దేశించిన లక్ష్యం మేరకు సాధించేలా కృషి చేయా లని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, జిల్లా కలెక్ట ర్ల ను ఆదేశించారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి, హౌసింగ్ కార్యక్రమం కింద చేపడుతున్న గృహ నిర్మా ణాల పురోగతిపై సమీక్షిస్తూ, స్టేజ్ కన్వర్షన్ పై రాష్ట్ర ప్రభుత్వం సూచిం చిన విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఈ నెల 20వ తేదీ లోపు 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారని అందుకు అనుగుణంగా ఇప్పటి వరకు 4.71 లక్షల ఇల్లు పూర్తి చేశారని మిగిలిన ఇళ్ల నిర్మా ణాలను నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదే శిం చారు. తాగునీరు, విద్యుత్, అంతర్గత రోడ్లు తదితర మౌలిక సదుపా యాలతో ప్రతి జిల్లాలో ఒక జగనన్న లే అవుట్లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్ల ను ఆదేశించారు. జిల్లాల్లో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని ప్రభు త్వం నిర్దేశించిన టైమ్ లైన్ లో పూర్తిచేసేలా చర్యలు తీసు కోవాలని సిఎస్ ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు, డిజిటల్ లైబ్రరీలు తదితర ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల



పురోగతిపై సిఎస్ సమీక్షిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. నా భూమి - నా దేశం ('మేరి మిట్టి, మేరా దేశ్') నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం అనే నినాదంతో మన సాంస్కృతిక మూలాలను, జాతీయ గుర్తింపును కాపాడుకునే ప్రాముఖ్యతను నొక్కి చెప్పే విధంగా జిల్లా స్థాయి లో ప్రజా ప్రతినిధులతో కూడిన కార్యక్రమాలను చేపట్టాలని ప్రధాన కార్యదర్శి, సూచించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కింద గ్రామ, వార్డు, మండల, నియోజక వర్గ, జిల్లా స్థాయిలో 4 దశల్లో అక్టోబర్ 2 నుంచి నవంబర్ 3 వరకు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహా, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్, డ్వామా, ఏపిఎంఐపి పీడీలు నాగరాజు, వెంకట్రావు, శ్రీనివాసులు, సిపిఓ సాలెంరాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, పశు సంవర్ధక జెడి మహేశ్వరుడు, డిపిఒ సుస్మిత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పెంచలయ్య, పంచాయతీ రాజ్ ఎస్.ఈ అశోక్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్ పా ల్గొన్నారు.

## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండలం కదిరి నాయుడుపల్లి అటవీ ప్రాంతం నుంచి గ్రామ పొలిమేర లోకి దాహం తీర్చు కునేందుకు చుక్కల దుప్పి రాగా గ్రామం లోని కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. స్థానికు ల కుక్కల్ని చెదరగొట్ట దంతో తీవ్రంగా గాయపడిన చుక్కల దుప్పి కొద్ది సేపటికి మృతి చెందింది. గ్రామస్తులు స్థానిక ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలపగా పశుసంచార వాహనంలో చుక్కల దుప్పిని తరలించి పోస్టుమార్టం నిమిత్తం అటవీ ప్రాంతంలో ఖననం చేశారు.

## ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్లే రూమును ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చిన్నపిల్లల వార్డు పిల్లలు ఆడుకునే ప్లే ఏరియా రూమును ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం రూము లోని చిన్న పిల్లల ఆట వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇస్కాల జ్యువెలరీ యజమాని ఇస్కాల ప్రతాప్ సహకారంతో వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు ప్లే ఏరియాను ఏర్పాటు చేయించారన్నారు. చిన్నపిల్లల వార్డులో పిల్లలకు అవసర మైన ఆట వస్తువులతో కూడిన రూమును ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని, ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఇస్కాల ప్రతాప్ ను అభినందించి ఆశీస్సులు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల, మాజీ సూప రింటెం డెంట్ డాక్టర్ ఇంద్రాణి పాల్గొన్నారు.

## ఆండ్రాయిడ్ యాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ కందుకూరు లో శనివారం ఉదయం కందుకూ రు లో మొట్టమొ దటిగా బ్రహ్మస్ అకా డెమీ సౌజన్యం తో నూతనం గా డిగ్రీ కాలేజ్ ఆండ్రాయిడ్ యాప్ ఇనాగురేషన్ ను స్థాని క ఎమ్మెల్యే మానుగంట మహీధర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాను గుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాప్ ను డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ నరేంద్ర,బాల భాస్కరరావు, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎవరి అనుమతితో ప్లంబర్‌ను నియమించారు?: ఎమ్మెల్యే



విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఎవరి అనుమతితో ఆస్పత్రిలో ప్లంబర్‌ను నియమించారు?' అని ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మండిపడ్డారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఎహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలు కి చెందిన ప్లంబరును ఆ జిల్లా డిఎంఅండ్ హెచ్‌వో ఏ అధికారంతో ఇక్కడ నియ మించారని ఆయన ప్రశ్నించారు. తమకు వున్న ఉద్యోగ అవకాశాలను ఏమాత్రం వదులుకోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఖరాకండిగా చెప్పారు. ప్లంబర్ నియామక ఆర్డర్ కాపీ ఎవరివ్వాలని , ఆయన హెచ్డీసీ బాధ్యులను ప్రశ్నించారు. జాబ్ నోటిఫికేషన్ ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు? ఆ ఉద్యోగ అర్హతలు ఏమిటి? ఉద్యోగ నియామకానికి అవలంబిం చిన విధి విధానాలు ఏమిటి ?ఇవన్నీ నిగ్గు తేల్చాలని ప్రశ్నించారు. అనుభవం, అర్హతలు, లేకుండా ప్లంబరును ఎలా నియమిస్తారని, కందుకూరు ఏరియా ఆసుపత్రి నెల్లూరు (డిసిహెచ్) డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ పరిధిలో ఉందనే విషయాన్ని ప్రకాశం డిఎంఅండ్‌హెచ్‌వో విస్మరించడం ఏమిటని, ఆయన తీవ్రం గా మండిపడ్డారు. ప్లంబర్ నియామకాన్ని తాను ఆమోదించ బోనని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఎహెచ్ సూపరింటెండెంట్ డాక్టరు శకుంతల, ఇంద్రాణి, వైద్యులు, పాల్గొన్నారు. స్థానిక ఏరియా వైద్యశాలలో చిన్నారులు ఆడుకునేందుకు నూతనంగా ఏర్పాటు చేయబడ్డ ప్లే రూమ్ ను ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నపిల్లలు ఈ ప్లే రూమ్లో ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆట వస్తువులను బొమ్మలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల, వైద్యులు డాక్టర్ ఇంద్రాణి పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన విద్యాధికారి

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) స్థానిక మండల విద్యాధికారి(1)షేక్ మస్తాన్ వలి ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. రెండో విడతలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మనబడి నాడు నేడు పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. కాంక్రీట్ సిమెంట్ సంబంధించి పనులపై ప్రతిరోజు ఉదయం సాయంత్రం నీళ్లు చల్లాలని ఆయన అన్నారు. పార్కింగ్ టైల్స్ వేసే ముం దు నేలపై కాంక్రీట్ వేసిన తర్వాత టైల్స్ పరచా లన్నారు. ఈనెల 15 లోపల మనబడి నాడు నేడు పాఠశాల బ్యాం కు ఖాతాలో నగదు మొత్తాన్ని విని యోగించి అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నాడు నేడు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే



విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు నగరంలోని 46వ డివిజన్, బృందావనం తదిత ర ప్రాంతాల లో నగర ఎమ్మెల్యే డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వంను 144వ రోజు శనివారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ స్థానిక సమ స్యలను తెలుసుకొని పరిష్కరి స్తున్నా మన్నారు. పొగ తోట నుండి బృందావనం వరకు రోడ్లు, డ్రైయిన్లకు సంబంధించి ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచి అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేస్తామని, అభివృద్ధి విష యంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళతున్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మ ద్, కార్పొరేటరు మహేష్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి



విశాలాంధ్ర -రాపూరు:పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిద్దవరం మెయిన్ ఎంపిపి ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు సయ్యద్ షకీలా సూచించారు. శనివారం రాపూరు విద్యాశాఖ అధికారి గుండవోలు శ్రీనివాసులు సూచనల మేరకు శనివారం మండలంలోని సిద్దవరం మెయిన్ ఎంపిపి స్కూల్ లో ఆమె అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రులకు అందించారు. తాము పాఠశాలల్లో ఏ రోజు కు ఆరోజు పాఠ్యాంశాలు, బోధన అనంతరం విద్యార్థులకు తప్పని సరిగా హోంవర్క్ ఇస్తారని వాటిని తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లల చేత చేయించి పంప దంతోపాటు ఇ ళ్లవద్ద తల్లిదండ్రులు కనీసం అర గంట అయినా చదివించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పథకం పిల్లలకు అందుతున్న విధానాన్ని పాఠశాల పని దినాల్లో స్వయంగా వచ్చి పరిశీలించి లోటు పాట్లు ఉంటే సూచనలు, సలహాలు అంద జేయవచ్చని ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ షకీలా తెలిపారు.

## రౌడీ మూకలను పెంచిపోషిస్తున్న మంత్రి పెద్దిరెడ్డిని అరెస్ట్ చేయాలి: టిడిపి



విశాలాంధ్ర -కందుకూరు రూరల్: జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులను నిరుప యోగంగా మార్చడాన్ని నిరసిస్తూ టీడిపి జాతీయ అధ్యక్షులు , మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ధర్మయుద్ధం కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు కాన్వాయ్ పై వైసీపీ రౌడీ మూకలు రాళ్లదాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు జడ రవీంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలను చూడ లేక తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలని జగన్ ప్రభుత్వంపై పోరు బాట పడితే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి వెన్నెముకలో వణుకు ఎందుకు పుట్టిందో సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు పర్యటన సజావుగా సాగితే చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి చేసిన అవినీతి , అక్రమాలు బయట పడతాయని అభద్రత భావంతో పోలీసుల అండతో రౌడీలను రెచ్చగొట్టి టీడీపీ కార్యకర్తల తలలు పగలగొట్టిన తీరు దుర్మార్గమన్నారు. ఇకనైనా ఇటువంటి దుర్మార్గాలు మానుకోకపోతే రానున్న రోజుల్లో వైసీపీ నాయకులు తగిన మూల్యం చెల్లించు కుంటారని రవీంద్రబాబు హెచ్చరించారు.

## జిఈఆర్ సర్వేపై అవగాహన

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యా లయ ఆవరణలో గల శ్రీ శక్తి భవనంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోపై అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. మండలంలోని సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల లకు సమావేశం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక మండల అభివృద్ధి ఇంచార్జ్ అధికారి ఎన్ మల్లికార్జున్ మండల విద్యాధికారి (1)షేక్ మస్తాన్ వలి, మండల విద్యాధికారి(2) తోట శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో 5 నుంచి 18 సంవత్సరాల వరకు మధ్య వయస్సు ఉండే ప్రతి ఒక్కరిని వాలంటీర్లచే సర్వే చేయించి యాప్‌లో నమోదు చేయా లన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లినవారు చదువుతున్నారా? లేదా అనే విషయాన్ని తెలుసుకొని నమోదు చేయాలన్నారు. మండలం లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో చదువుతూ మధ్యలో మా నేసిన విద్యార్థులు ఏ పాఠశాలలో నమోదు కానీ వారిని ఆయా పాఠశాలలలో చేరే విధంగా సచివాలయ వెల్ఫర్స్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సర్వే యాప్‌లో వాలంటీర్లచే నమోదు చేయించాలని తెలిపారు.

# వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

- మండల అధికారులపై జడ్‌పిటిసి ఆగ్రహం
- ప్రజా ప్రతినిధుల ప్రశ్నలకు అధికారుల స్పందన కరువు
- అన్ని సవ్యంగా జరుగుతాయన్న ఎంపీపీ



విశాలాంధ్ర ఉదయగిరి: స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణ లోని స్త్రీ శక్తి భవనంలో సర్వసభ్య సమావేశం వాడి వేడిగా శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ము ఖ్య అతిథిగా పాల్గొన్న జడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు మండల అధికార తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని ప్రజలకు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదంటూ వారి తీరు మార్చుకోవాలని ఆయన మండల సర్వ సభ్యసమావేశంలో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మార్చుకపోతే వేటు తప్పదు అంటూ హెచ్చరించారు. అనం తరం శకునాలపల్లి పంచాయతీ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వ ర్‌రెడ్డి సభలో ప్రశ్నిస్తూ స్మశాన స్థలానికి వెళ్లే మార్గం బాగా లేదంటు చుట్టూ ముళ్ల పొదలు, కంప చెట్లు అలుముకొని ఉన్నా యంటూ ఎన్నిసార్లు జంగిల్ క్లియరెన్స్ చేయాలని చెప్పినా అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరి స్తున్నారంటూ మండిపడ్డారు. ఎందుకు స్పందించిన ఎంపీపీ మూలే పద్మజ జెసిబి పంపిస్తామని, త్వరగా పనులు మొదలు పెట్టాలని సమాధానం ఇచ్చారు. చుక్కల భూములకు ఇంత వరకు మోక్షం లేదని దాసరపల్లి ఎంపీటీసీ సుభాని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. తమ గ్రామంలో నెలకొన్న సమస్య ఏ విధంగా పరిష్కారానికి నోచుకో లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మండల సర్వసభ్య సమావేశం సమస్యల పర్వంలో సాగింది. చివరగా ఎంపీపీ మూలే పద్మజా వినయ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలు సవ్యంగా జరుగు తాయంటూ అధికారుల మొండి వైఖరి విడనాడాలంటూ ఆమె పేర్కొన్నారు. 2024లో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం నులిపురుగు పాంప్లెట్స్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలోసొసైటీ మాజీ అధ్యక్షుడుమూలే వినయ్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ తాజుద్దీన్, ఇన్‌చార్జి ఎంపీడీ వో మల్లికార్జున, తహశీల్దారు జగదీష్ బాబు, మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి, కో ఆప్షన్ సభ్యులు సుభాని, మండలాధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## నేడు స్వాతంత్ర సమరయోధుల చిత్రపట ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: 6వ తేది ఆదివారం నెల్లూరు జిల్లా జేసీ రోణంకి కూర్మనాథ్ చే స్వాతంత్ర్య చిత్ర పట ప్రదర్శనను ప్రారంభిస్తారని ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ రఫీ, షేక్ రషీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చిత్ర పట ప్రదర్శన 6,7,8 ఉదయం 10 గంటలకు నుంచి రాత్రి 7వరకూ ఉంటుందన్నారు. స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన అమరవీరుల 350 వర్ణ చిత్రపటాల ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోలేమని ప్రస్తుత యువతకు, విద్యార్థులకు స్వాతంత్ర ఉద్యమం ఆనాటి పరిస్థితులను గుర్తు చేస్తూ ఈచిత్రపట ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రదర్శన డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఈ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ ఉచితంగా చూడవచ్చని తెలిపారు. ఈ ప్రదర్శనకు ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ సాకారం అందిస్తున్నారన్నారు. మహాత్మాగాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, రాజ్ గురు, సుఖదేవ్, బేగం హజరత్ మహల్ లాంటి ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు వారి ఫొటోలను ఈ ప్రదర్శనలో చూడవచ్చని కుటుంబ సభ్యులందరూ వచ్చి ఈ ప్రదర్శనను చూడాలని కోరారు.

## ఘనంగా తల్లిపాలవారోత్సవాలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం జువ్వలదిన్నె సెక్టార్ పరిధిలోని తాటిచెట్ల పాలెంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా కావలి ప్రాజెక్టు సిడిపిఓ సౌజన్య చెన్నారాయునిపాలెం గ్రామ సర్పంచ్ కొమారి గిరిబాబు పాల్గొని తల్లిపాల విశిష్టత గురించి కార్యక్రమానికి హాజరైన గర్భవతులు, బాలింతలకు వివరించారు. మండలంలోని అల్లిమడుగు సెక్టార్ పరిధిలోని ఉమామహేశ్వరపురం జక్కేపల్లి గూడూరు సెక్టార్ పరిధిలోని తాళ్లూరు గ్రామాలలో కూడా వారోత్సవాలు నిర్వహించి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపరువైజర్ సుభాషిని, అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముర్రుపాలతో ఆరోగ్యం

విశాలాంధ్ర- నెల్లూరు: పుట్టిన వెంటనే ముర్రుపాలు తల్లి బిడ్డకు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా పిల్లలు ఉంటారని ఐసిడిఎస్ సూపరువైజర్ సుబ్బమ్మ తెలిపారు. శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పంటపాలెం సెక్టార్ పరిధిలోని దోరువుల పాలెం పంచాయతీ పరిధి లోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భవతులకు వైఎస్ఆర్ పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించాక ప్రతి గర్భవతి అంగన్‌వాడీ కేంద్రంలో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అలా నమోదు చేసు కున్న గర్భవతులకు అంగన్ వాడీ పరిధి నుండి ఇచ్చే పౌష్టికాహా రాన్ని అందిస్తామన్నారు. బాలింతలు కూడా అంగన్‌వాడీ కేంద్రం లో పెట్టే పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాల్సి ఉం టుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి, అంగన్‌శాడీ వర్క ర్లు సువర్ణ, లక్ష్మమ్మ, మేరీ నిర్మల, కోటమ్మ, సువర్ణ లక్ష్మి పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు: ఎస్ఐ

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరి నియోజ కవర్గం రాపూరు సర్కిల్ పరిధిలోని సైదా పు రం మండలంలో అక్రమ మైనింగ్, తెల్ల రాయి తవ్వకాలు నిర్వహించిన, తరలించిన చర్యలు తప్పవని సైదాపురం ఎస్ఐ చల్లా వాసు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా చల్లా వాసు తెలుపుతూ ప్రభుత్వ నిబం ధనలు పాటించకుండా అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎవ్వరైనా అక్రమంగా మైనింగ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చల్లా వాసు హెచ్చరిం చారు. గ్రామాలలో పట్టా ,ప్రభుత్వ భూము లలో అనుమతులు లేకుండా తెల్ల రాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకొని వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. ముఖ్యమంగా పరిమితి మించి నిబంధనలు విరుద్ధంగా టిప్పర్లు అధిక లోడ్లతో రాయిని తరలించడం వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రకటన ద్వారా తెలిపారు.

# పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పెనుశిల లక్ష్మీ నృసింహస్వామి వారి ఆలయంలో మే 18 వతేది 2023 నుండి అగస్టు 4 వతేది 2023 వరకు 78 రోజులకు గా ను స్వామి వారి ఆలయంలో ఉన్న హుండీలు లెక్కింపు ద్వారా మొత్తం రూ.1,24, 69, 78500, మిక్స్‌డ్ బంగారు ఆభరణాలు 000.425. 00 0గ్రాములు, మిక్స్‌డ్ వెండి ఆభరణాలు కేజీ 006.100.000.గ్రాములు, విదేశీ కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 1 డాలర్స్-3,10 డాలర్స్-2,20 డాలర్స్ -1,కువైట్ దినార్లు 1/4 దినర్స్ -2,1/2 దినర్స్ -2,1 దినార్స్ -12,10 దినార్స్-2 , 5 యూరో ఇపిన్ -1, 1000 బొంకొక్ కొరియా వోన్-1,5 కెనడా సిన్యూ -2,10,00,000 టర్కియే బిన్ -1, 5,00,000 టర్కియే బిన్ -1 ఆదాయం వచ్చింది. హుండీ లెక్కింపునకు సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, ప్రధాన అర్చకులు, సిఐ కోటీశ్వర రావు, పెంచల కోన బెట్ పోస్ట్ పోలీస్ వారు, జిల్లా ఎస్‌సి ఐ రిటైర్డ్ అసోసియేషన్ నెల్లూరు వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజ ర్, బ్యాంక్ సిబ్బంది , ఆలయ సిబ్బంది పాల్గొ న్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం జి. శ్రీనివాసరావు నెల్లూరు జిల్లా ఎండోమెంట్స్ అధికారి, ఇన్‌స్పెక్టర్ ఎం. సుధీర్‌బాబు, హాజ రయ్యారు. హుండీల ద్వారా వచ్చిన మొత్తంను ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచలకోన బ్రాంచ్‌కు జమ చేశామని ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె. జనార్ధనరెడ్డి తెలిపారు.

# జగన్ మోహన్ రెడ్డి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారు: టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తోందని, వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నెల్లూరు నగరం లోని స్థానిక విఆర్‌సి సెంటర్ వద్ద నుండి గాంధీ బొమ్మ మీదుగా 'ఫీజు ఎక్కడ కంసమామ ?' అంటూ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా నేతృత్వంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్.అబ్దుల్లా మాట్లాడుతూ బటన్ నొక్కి అమ్మఒడి నిధులు పూర్తి స్థాయిలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతున్న మాటలు ఒట్టి బూటకం అని, ఒక్కొక్క విద్యార్థికి 6 వేలు, 9 వేలు మాత్రమే అమ్మఒడి డబ్బు జమ అయిన ఘటనలు ఒక్క నెల్లూరు జిల్లాలోనే కోకొల్లలుగా ఉన్నాయన్నారు. అర్హత ఉన్నా అమ్మఒడి అందని విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 లక్షల మంది విద్యార్థులకు అమ్మ ఒడికి అర్హత ఉండగా, కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే 2 వేల కోతతో 13 వేల సాయం అందుతోందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం అమ్మ ఒడిని విద్యార్థులకు అందకుండా వైసీపీ ప్రభుత్వం దగా చేసిందన్నారు. విద్యార్థుల గొంతు కోసి నిధులు మిగుల్చుకునే కుట్రకు తెర లేపిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంట్ అందించగా నేడు వైసీపీ పాలనలో విద్యా దీవెన ద్వారా కేవలం 10 లక్షల మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి 6 లక్షల మంది విద్యార్థులకు మొండి చేయి చూపుతోందన్నారు. 3 విడతల విద్యా దీవెన బకాయిలు దాదాపు 2 వేల కోట్ల రూపాయలను వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిందని, ఫీజులు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వసతి దీవెన అర్హులకు 4 విడతల సాయం నిలిచిందన్నారు. దాదాపు 2 వేల కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్సుమెంట్ ను వైసీపీ ప్రభుత్వం ఎత్తి వేసి విద్యార్థులను రోడ్డు పాలు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాల యాజమాన్యాల వద్ద నిలిచి పోయాయన్నారు. అధికారం లోకి వస్తే మేనమామలా చూసుకుం టానని విద్యార్థులను నాడు జగన్మోహన్ రెడ్డి నమ్మించి, నేడు కంసమామ అవతారం ఎత్తారన్నారు. మేనమామ ప్రభుత్వం విద్యార్థి కంటక ప్రభు త్వంగా మారిందని గత నాలుగేళ్లుగా విద్యార్థులకు ఫీజులు నిలిపి వేధించడం తప్ప మంజూరు చేసి లాలించింది లేదన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థుల ఫీజులు చెల్లించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కా ర్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు షేక్ వసీం, కార్తీక్, జీవన్, సూర్య, నౌషాద్, సుధీర్, నరేంద్ర రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.